# ఉపేక్షకే దేవుడా??



రచన:

శ్రీ ముద్దసాని మాధవరెడ్డి.

ఆకాశంనిండా దట్టంగా కొత్త గొంగళ్ళతో శామియానా వేసినట్టు నల్లటి మేఘాలు, తెల్లవారేటప్పటికి ఎంతో దూరంలో వున్న ఆకాశం వానమబ్బులతో వొంగిపోయి పొద్దు మరీ దగ్గరయి చేతులందిస్తే అందుతాము అన్నట్లు తాటి సిగల్లోంచి, తుమ్మకొమ్మల సందుల్లోంచి వూరి మీదకన్నా ఆ పొలంమీదకు, అందులోనూ ఆ కళ్ళం మీదికి బాగా చేరువయ్యింది.

ఊరు ఏదైతేనేం. ఊట వున్న ప్రతి ఊళ్ళో జరక్కపోయిన, ఊటలేని ఊరులో మాత్రం జరుగుతున్న కథేయిది.

వంశం ఏదైతేనేం. ముద్దుముద్దుగా బ్రతుకుతున్న వంశంలో సాగకపోయిన, ముద్దులేని ముచ్చటలేని ముద్దసాని వంశంలో మాత్రం సాగుతున్న చరిత్రేయిది.

పట్వారి తరతరాల వారసత్వాన్ని నిలుపుకుంటున్నాడు. రాజభరణాలు రద్దయినాయంటున్నారు గాని రాజులింకా వున్నారంటే చాలా మంది నమ్మరు. భూసంస్కరణలు అమలయ్యాయంటన్నారు గాని వీళ్ళ భూములు పక్కల, పిల్లల పేర్లపై చెలామణి అవుతున్నాయంటే అంత కంటే నమ్మరు. వాళ్ళ ఆస్తులు పోలేదు. అంతస్థులు కూలలేదు, ఆడంబరాలు తరగలేదు. కంఠాల కర్కశత్వం సన్నగిల్లలేదు. పరువు ప్రతిష్ఠలు, అధికారాలు అలాగే స్థిరంగా వుంటున్నాయనడానికి ఆగారెడ్డి మనకో మంచి ఉదాహరణ. ఆ ప్రాంతాలకు అతను రాజు. కాకుంటే దొర. రోజూ గురకపెడుతూ కంటినిండా నిద్రపోయే దొరగారు ఇవాళ కలత నిద్రలో సతమత మవుతున్నాడు. రాకరాక పల్లెకొచ్చిన కరీంనగర్ సేటు పెట్టిన ఆశ చుట్టే అతని మనసూ, కలలూ ప్రదక్షిణం చేస్తున్నాయి.

వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోవడం వాళ్ళ వంశంలోనే లేదు. లాలిస్తూ తాత చెప్పిన బుద్ధులు, నడిపిస్తూ తండ్రిచేసిన బోధలూ రక్తంలో జీర్ణించుకు పోయాయి.

పక్కలో దొర్లిదొర్లి అలిసిపోయాడు. వడ్లు-లారీలు-కరీంనగర్-లాభాలు-సేట్-నవ్వులు పరిహాసాలు ఇంకా ఇంకా, హారాలై అందంగా మహోన్నతంగా కళ్ళు మూసినా, తెరిచినా ప్రత్యక్షమవుతున్నాయి

"ఎంత రాత్రియినాసరే! ఇయ్యాల కుప్పకొట్టాల్సిందే. వొడ్లు లారీల కెక్కాల్సిందే" చుక్కపొద్దునే హుకుంజారిచేసి కొడుకు పాపిరెడ్డిని పొలల దగ్గరకు పంపించాడు.

కర్రమోతతో, గద్దింపుల్తో అదిరిపడి వరికుప్పకు కాపలాపడుకున్న జీతగాళ్ళందరూ పాపిరెడ్డిని చూసి ఒక్క ఉదుటన లేచి చెప్పినట్టల్లా ఎడ్లనీ, దున్నపోతుల్నీ జంతులుకట్టి పడుగు తొక్కిస్తున్నారు.

పొలానికి తగ్గకళ్ళం. అట్లాంటిది ఆవుళ్ళోనేకాదు. పది గ్రామాల్లోనూ లేదు. ప్రేమతో పెంచుకున్నా

అందానికి, మన్నికకు
రోజా


బనియన్లనే వాడండి

ఉద్యానవనంలా పోతుమళ్ళు, తుమ్మలు, తాటితోపులు, చింతలు, మావిళ్ళు వలతు సంపదకు కొరత లేదు.

నాట్లు వేసినా, కలుపుతీసినా, చలకల్లో చెట్లుకొట్టినా, విత్తనాలు వేసినా వూళ్ళోని కూలి జనం అంతా ముందు ఆగారెడ్డి దగ్గరికి రావలసిందే. తరతరాలుగా సాగివస్తూ నేటికీ నిరాటకంగా సాగుతున్న కట్టడి అది.

అతడు వద్దు కొలవందే వూళ్ళో ఎవరూ కొలవకూడదు.

కుండ కింత ధర అని అతడు నిర్ణయించాల్సిందే. చిన్న రైతులు వడ్లమ్మినా, అముదాలమ్మినా ముఖ్యంగా వేరుశనగా, కందులు ఏవమ్మినా అతడు కాదంటేనే ఇతరుల కమ్మాలి.

పుట్లబేరం తనది. కుండలు కుంచాలబేరం వూళ్ళోని చిల్లర కొట్లది.

కళ్లంలో బంతులు కట్టించి వూళ్ళోకి కూలీల కోసం పరిగెత్తాడు పాపిరెడ్డి.

అందరిలా ఇంటింటి కెళ్ళి చెప్పడం కాదు వాళ్ళు చెప్పడం. డప్పుతో చాటింపు వేయడమే.


పొద్దుపొడుపుతో వొచ్చి పడుకులు తీస్తున్నా, కొత్తవి వేస్తున్నా, కొత్త బంతులు కట్టి తొక్కిస్తున్నా పని తిరగబడుతుందే కాని తరగడం లేదు.

పిల్లలూ, ముసలివాళ్ళు, ఆడామగా అందరూ ఎవరి పనుల్లో వాళ్ళు లీనమైపోయారు. పక్కవారితో మాట్లాడకూడదు. పగలబడి నవ్వకూడదు. నవ్వుల్ని, దుఃఖాల్ని, పరిహాసాల్నీ ఇళ్ళలో వుట్లమీద పెట్టి రావలసిందే.

అయిదు కుటుంబాలు చీపుర్లు మడిచి మడమల్తో కళ్ళం కన్నాల్లోంచి, గడ్డి కట్టల్లోంచి ఒక్కొక్క గింజే రాల్చుకుంటున్నారు చాట్లలోకి.

ఆకాశంలోని మబ్బుల్లా గడ్డివాములు, గడ్డివాముల్లా మబ్బులు వేటికవే కొండల్లా తూపు దిద్దు కుంటున్నాయి.

క్షణం గాలాగితే తూర్పార బట్టేవాళ్ళు వొణికి పోతున్నారు. మీరు పట్టలేదంటాడు, గాలిరాలేదేమో నను

Regd. Trade Mark


No. 162919 & 258010.

ఫోన్ , 22217 తంతి : "డొవెక్స్"

# డొవెటెక్స్ కంపెనీ

( ఉత్పత్తిదారులు, రవాణాదార్లు )

బెడ్ షీట్స్-టవల్స్, దోవతులు, టర్కీ జక్కాడ్ టవల్సు మొదలైనవి, చేనేతబట్టలు మరియు నూలు వ్యాపారస్తులు.

నెం. 14, మహల్ 2వ వీధి, మధురై—625001.

కొడు ఆగారెడ్డి. కట్టమైసమ్మకూ, బద్దిపోచమ్మకూ, ఓదెల మల్లన్నకూ, పెద్దావెరకూ "పొలియోపొలి" అంటూగాలి దేవుణ్ని ఆదేపనిగా కొలుస్తూ కంటిరెప్పవెత్తి, చాల్లెత్తి పిలుస్తున్నారు గాలిని.

ఏనిముషానికానిముషం మబ్బుమీద మబ్బుచేరి ఆకాశమే చీకటి ముసుగులా మారిపోయింది.

వడవగలిగిన కూలీల పిల్లలు గడ్లో దొర్లి దొర్లి గంతులు వేస్తున్నారు. మబ్బుల్ని చూపి మరీమరీ మురిసిపోతున్నారు. అదే కళ్ళానికి దూరంగా తుమ్మచెట్లకింద ఏడెనిమిది మంది చంటిపిల్లలు గోనెతట్టలలో, గడ్డిపీలికల్లో, గడ్డికట్టల్లో ఏడుస్తూ, పడుకొని బోర్లాపడుతూ, ఆడుతూ, ఆడుతూ, అంబాడుతూ వాళ్ళ ప్రపంచంలో వాళ్ళు మునిగి పోయారు.

"ఒరేయ్ వడ్లూరిరాజిగా, పెద్దొరొచ్చేయాల్లయింది రా. జల్ది జల్దిగానీయండ్రి" పాపిరెడ్డి దొర కర్రవూపుతూ అటూఇటూ తిరుగుతూ పశువుల్ని అదిలించినట్టు మందలిస్తూన్నాడు కూలి జనాన్ని.

వూళ్ళో ఆతన్ని తండ్రి జాట్ల కల్లి ఎల్లిండంటారు. తండ్రిపేరు పెట్టి పిలిచినా ఆతడు పలుకతాడు పైగా నవ్వుతాడు.

"మీకియ్యాల తలో తవ్వెడొడ్లు కూలెక్క ఇప్పిస్తా కళ్ళం నించి వొడ్లు లేచిందాగా ఎవరూ అన్నాల కెల్లొద్దు" హుకుం జారీ చేశాడు పట్వారి కొడుకు పాపిరెడ్డి.

గుండెలు దద్దరిల్లేట్టు ఊరుము "అఁ!" వోహృదయం మూల్గింది.

"ఎల్లుండి గట్లనే జేస్తరు" కస్సుమన్నాడు చిన్నదొర.

"వీళ్ళ మొల్దారాలు తెంప. వీళ్ళకు పత్తుపాతాలొచ్చి కాళ్ళు విరిగి మూల మంచాలెన్నదేసుకుంటారో. ఇంటికాడ నాపిల్లలేడుస్తుంటే, తవ్వెడాశపెట్టి బువ్వ దినొద్దంటాదేందే? కనుకుంట్ల రంగుమామ నువ్వన్నా అడుగరాదే. గట్లపొయిచ్చేదానికి నువ్వు కూడ మాడి సావమంటావేందే?"

"అల్లజాతే అంతెలేకే, వీళ్ళ గడ్డకు గడ్డ ఎన్నడు మానేట్ల మునిగి పోద్దొగాని, అందితే జట్టు అందక పోతే కాళ్ళు మన జమానరాకపోద్దా! ఎత్తుకో ఎత్తుకో అడుగుదాంగాని ఈమోపేసిరాపో"

"అయ్యో! ఓ ఓం పోడా! నీ తలపండు పలుగా, అగ్గజాడు ముక్కపోగు లచ్చక్కా. పోరనికి నిన్ననే పావుల పైసల కకడుగాయద్దెచ్చి తలకుపోస్తే, తలకాయనిండ మట్టి పోసుకుంటున్నాడు. ఇక చేసే జేతునూ, నీ బొంచనురా! పోయి బండి కింద చెల్లెతోని అడుకపోరా".

"ఏమోనే. వానొస్త దన్నట్లుంది. వాకిట్లో వడ్లెండబోసినాను. మా రంగడెత్తుతాడో లేదో. మా చిన్న పోరగాడు సాయమాన్డ్ల తొ బెండ్లనేవుండు. పోయిన మంగల్వారం నుంచి సర్దయ్యింది. ఇయాల్టి కెన్ని దినాలు. మంగల్వారం ఒకటి, బుదారం రెండు, ఐతారం ఐదు. అమ్మో ఐదు రోజులైంది ఈ మొగులికెంత యెక్కువయితదో ఏమో? పచ్చనూరు మల్లక్కా"

*With best compliments:*

**"RAMSAR"**

FOR

AGRI PRODUCTS
AND
PEST CONTROL
AGRICULTURAL MACHINES
AND
EQUIPMENTS.

M/s. Ramsar Farm Machines Private Limited

13/18, PERIASWAMY ROAD,
COIMBATORE-641002.

"అయ్యో వురుముతుంది. తలెముంతలు జారట్లనే వున్నే. పిడుగు పడ్తె ఏమన్నుందా? చిప్పలు దొరంవు."

"పొద్దున దాగిన గంజి ఎక్కడ బొయ్యిందో కడుపులదేవుతుండే ఎల్లి ఎల్లక్క, ఈడు పోనియ్యడంటనా?"

"పాలు నేపులొచ్చినై. పన్నియాల్ల కన్నా పోనిస్తడో లేదో"

"ఏందో చెత్త కనుకక్కా - అదిగో లారి తోస్తున్న అండ్లొస్తుండేమొ పెద్దొర —"

"ఇక మనం బువ్వ దిన్నట్టే" ఇలా మూగ్గె హృదయాల మీద నిప్పులు గక్కుతూ నాలుగు లారీలు రానే వచ్చి, కళ్ళానికి మూడు వైపులా పహారాగా నిలిచి పోయాయి.

కూలీల గొంతుల్లో వెలక్కాయలు పడ్డాయి.

SELECT BEST AND
USE ALWAYS ...

R.K.S. KNITTINGS
TIRUPUR

R. K. S. BANIANS

Mfgrs :
R. K. S. KNITTINGS
TIRUPUR-638602

ఒక్కొక్క గడ్డిపోచ గడ్డపారంత భారమై భుజాలు, భూమీ కృంగి పోయాయి.

దొరగారు మల్లెపూవులాంటి తెల్లని గుడ్డల్లొ మెరిసి పోతుంటే తలిప్తిగా చిరునవ్వుల్తో ఓ లారిలోంచి మెల్లగా దిగాడు.

చిన్నదొర వెళ్ళి తండ్రి ఎడమ భుజం వైపు నించొని "చెప్పినా బాపు. తప్పేడెక్కవిస్తం. వొడ్లు లారీల కెక్కనంకనే పొమ్మన్నా" నన్నాడు.

"ఏ మంత్రం?"

"మన మాట జవదాటే వాడెవడు?"

"అరేయ్ చూడండ్రా. నాలుక్కండల కల్లు జెప్పిస్తున్న. ఇయ్యాలొక్క రోజు కష్టపడండి. కరీంనగర్ నుంచి లారీలొచ్చినై. ధర బాగా పలుకతుందట చిన్దొర తప్పేదన్నాడుగాని నేను మానెడిస్త చెయ్యండి! చెయ్యండి!! పని చెయ్యండి!!!

ఆగారెడ్డి మంత్రం జపించాడు.

కూలీలు ఎవరూ జవాబు చెప్పె సాహసం చెయ్య లేదు, యంత్రాల్లా పనులు చేసుకుంటూనే పోతున్నారు. అప్పుడే—

"చెక్కపొట్టు అమ్మి, యీ డబ్బుతో బుద్ధిగా చదుకోరా నాయనా! అని వాడి అమ్మ అంటే. మానేరు నదిపై నుండి చదువును తీసుకెళ్ళి, పరీక్షలో పట్టీకొట్టి విధిలేక సగం చెక్కిన నాగటి దుంపను వొదిలేసివచ్చిన వడ్లపులిగాడు ఎడమచేత్తో డబ్బానిండా నీళ్ళు తీసుకొని మైసమ్మ పెరట్లోకి పరుగెత్తబోయి బోర్లబడ్డ కమ్మరి రాజయ్య ఖాళీ డబ్బ కళ్ళం జ్ఞాపకం చేయగానే కళ్ళం గడ్డకు చేరిన కమ్మరి, సగం గుండు గొరిగి వదిలేసి వొచ్చిన మంగల కిష్టడు, ఇస్త్రీ పెట్టెలో నిప్పులేసి, ఇస్త్రీ చేయడం రేపటి వరకు వాయిదా వేసుకుని వొచ్చిన చాకలి రంగడు, మేక కంఠంపై కత్తి మోపి అల్లా! అని అనగానే, మేక 'కళ్ళం' అని అరవగా కళ్ళంకు బయలుదేరిన దూదేకుల సత్తాయిగాడు, పట్టపగలే మంచమెక్క బోయి, పెళ్ళాం కళ్ళం జ్ఞాపకం చేయగానే మంచం దిగి పరుగెత్తుకొచ్చిన

డజనుమంది పిల్లల తండ్రిఅయిన కటకం సూరిగాడు, పెళ్ళి ముహూర్తం రెండు రోజులకు వాయిదా వేసుకొని వచ్చిన, తమలపాకులను నలమడంలో మేకల్ని మరిపించే రత్తయ్య అనే బ్రాహ్మణోత్తముడు, కరెంటు బారి, పోగుల వెంకోడు, గజ్జెలపోషిగాడు, పల్లెల రాముడు, కొంగరమల్లిగాడు, మొలకొమురెల్లి, కర్రె పుల్లగాడు, తుమ్మల దాదడు ఒక్కరేమిటీ పల్లెకుకళ్ళ లాంటి వాళ్ళందరూ గోనెతట్లు, దుప్పట్లు భుజాన వేసుకొని, కొందరు బండపంపు నుంచి, కొందరు సాయపంపు నుంచి, మరి కొందరు మంగలమిట్ట నుంచి ఒకరొకరే కళ్ళం గడ్డకు చేరుకున్నారు.

ఆ పూట కళ్ళంకాడికి రాకపోతే రావలసిన సంవత్సరం గింజలు దొరకవని అందరికి తెలుసు. బిచ్చాలు అక్కడే తీసుకోవాలని ఆగారెడ్డి కట్టడి. ఆ సమయం మించితే మళ్ళీ ఏడాది వరకు నోరెత్త కూడదు.

కళ్ళు కుండలు వచ్చేశాయి. రత్తయ్యగారు దొరగారితో ఖాతాఖానీచేశాడు. మిగిలిన పనివాళ్ళందరూ కట్టలు కట్టడమో, సంచులు నింపడమో, మోపులు మోయ్యడమో భయభక్తులతో చేతికి అందినపని చేస్తూనేవున్నారు.

ఆకలితో తిరుగబడి పొర్లిపొర్లి కోపంతో గుర్రు మంటూ పేగులు ప్రొద్దు క్రుంకడం కోసం ఎదురు చూస్తున్నాయి. అయినా చేతులు, కాళ్ళు నిర్లిప్తంగా, యాంత్రికంగా పశువుల్తోపాటు పనిచేస్తుచే వున్నాయి.

కూలీల పని బాటసారులకు కన్నుల పండుగగానే వుంది.

చైతన్యం వల్లి విరిసినట్లేవుంది.


ఆగారెడ్డి కళ్ళమూ మజాకా తనను అభినందించు కుంటూ తనలో తాను నవ్వుకుంటున్నాడు కుదురునా కూర్చుని.

ఆ నవ్వు ఎంతోసేపు నిలువలేదు.

పదిమంది బడికుర్రాళ్ళు దుబ్బమీన్నుంచి వొగర్చుతూ "గుడిసెలకు నిప్పంటుకుంటుంది, వాడకట్టంతా కాలిపోతుంది. రండి, రండి, త్వరగా రండి. సార్లు నీళ్ళు పోస్తున్నారు." అంటూ పరుగెత్తుకొచ్చారు.




# వీనస్
## జెట్ పంపులు.




# Venus

## DEEP WELL PUMP SETS

రెండు సంవత్సరముల గ్యారంటితో
ఇప్పుడు దొరకుచున్నది.

____: వివరములకు :____

Phone : 25146
VENUS ENGINEERING WORKS
MADURAI - 625001

దొరగారు బెత్తం కర్రలా లేచి నిలబడ్డాడు.

కూలీల గుండెలు ఎగిరి పడడంలో సముద్ర కెరటాల్ని మించిపోయాయి.

"అరేయ్ దాసరిరాజన్న, బొక్కాంవర్సా పదండ్రా పదండ్రా" పనివాడిలేని పరుగు లంఘించుకో బోయాడు కనుకుంట్ల రంగడు.

దొరగారు పోబోతున్న కూలీల కడ్డంవచ్చి "అగండి అటు చూడండి. నా చలకల్లిండా తాటిచెట్లు, ఎంత పెద్ద తోట! ఇదిగో ఇక్కడ మాంచి కాగబారిన తుమ్మలు, అదిగో వేపచెట్లు. ఎవరి గుడిసెలుకున్నాయ్. చక్కని వాసాల్తో, దూలాల్తో గుడిసెలు నేను కేయిస్తా.

ఈళ్లను చూడండి. కమ్మరి, కుమ్మరి, వడ్లాయినా, ఉప్పరి అంతా నేను జెప్పినట్లు జేసేవోళ్లే. మహ అయితే పది పదిహేను గుడిసెలు, కుండలు చాట్లు, తప్ప మీ గుడిసెల్ల ఏమున్నది గనుక? కుమ్ముల్లో గింజలు మూల్గుతున్నాయా? పోతే పోనీయండి. దరిద్రం పోతుంది. కొత్తిండ్లు నేను కట్టిస్తానంటున్నానుగదా! మీదియాళ్ళ వొడ్లు నింపకపోతే నాకు కేయిల మీద నష్టం వస్తుంది. వర్షం వస్తే మీకూ నాకూ గింజ దక్కదు."

కనుకుంట్ల రంగమామ "వున్నోని, వానను నమ్మినా డారుడ్డి." ఎవరో తల్లి "మా పిల్లలయ్యో పిల్లలు" అంటి గుండెలు బాదుకుంటూ.

"సార్లు పిల్లలందర్ని బయటేసిండ్రు" కరాస్త్రస్కు గట్టిగా అరిచారు. "ఏ ఆడకట్టు"

"తంగుమామ ఏ ఆడకట్టయి తేందిరా, అన్నీ మనిండ్లే".


దొరా! నీ కాల్మొక్కుతం మా కొత్తిండ్లొద్దు కోతలూ వొద్దు వూళ్లెకిపోనీయండ్రి"

చిన్నదొర "కట్టడి కాదని బతుకుతారా "గొంతు చించుకున్నాడు. పట్వారి, "అవును బతుకుతురా ఒరేయ్! పోరగండ్లు మీ పంతుల్లకు నేను జెప్పిన్నని జెప్పండ్రా. అన్నీ తఖతుంతలు, కుండలు, చాట్లు బయటేయ్యమనండ్రి. పొండ్రా. పొండి" తరిమేసాడు పట్వారి. కాలికి బుద్ధి చెప్పారు పిల్లలు.


Phone: Office: 22168
Resi. : 32518

Grams: "PALASIRAMA"

"SVF" ఎలెక్ట్రికల్ మోటారులు "SVF" సెంట్రిఫ్యూగల్ పంపులు
స్లైడ్ రీల్స్ మరియు W-1 స్ప్లిట్ పుల్లీస్




మీ వ్యవసాయానికి కావలసిన నీళ్ళను,
అతి సులువుగా సరఫరా చేయగలదు



: వివరములకు :

SRI VENKATESA FOUNDRY
9/152, Patel Road,
COIMBATORE - 641009.

Sales Branch:
SRI VENKATESA FOUNDRY
12-A, Thambu Chetty St., Madras-600 001.
54, Perumal Koil St., TIRUPUR-638 604.

చాకలి మీనడు దండాలు పెడతూ "మీయింటికేం కాగానే వుందిగా. మాదికల్లి నిమటప్పానాకెరో ఉండనే వుండే" అన్నాడు బ్రాహ్మణి రత్తయ్యగారు జుట్టు ముడి వేసుకుంటూ.

"తరువాత నన్నడిగి లేదు మీయిష్టం" పట్వారి ఖండితంగా చెప్పేశాడు.

కూలీల రక్తనాళాలు ఉబ్బి పోయాయి. ఆయన కెదురుమాట్లాడి తన్నులు తిన్న వాళ్ళు, పని పోగొట్టుకున్న వాళ్ళు ఒకరొకరి కళ్ళల్లో మెదిలారు. తనని కాదంటే నిజంగానే వూళ్ళో తిరగడం కష్టం. ఇక్కడే వుంటే ఇండ్లూ, సామానులూ అగ్గిపాలు.

అందరూ కలిసివున్నా, కలిసి ఆలోచించుకునే అవకాశం లేదు. చేతులూ పిసుక్కుంటూ నిల్చున్నారు. గాలి ఎక్కువయ్యింది. మేఘాలు సంఘర్షిస్తున్నాయి. ఎదురుగా ఆనకట్టలా, కొండలా పట్వారి. నోరుమెదిపిన వాళ్ళ బతుకులు చేయిజారిన పాలకుండలే. ఒకరినొకరు భయంగా చూసుకుంటున్నారు.

కనుకుంట్ల రంగడు తెగించి "దొరగారు మీరేమన్నా చేసుకోండి. నేనుబోతున్న అంతా పదండ్రా" అంటూ వెళ్ళిపోయాడు.


జోరుగా గాలివీచి గడ్డి ఎగిరిపోతుంది. ఇద్దరు వెళ్ళి వట్టుకొచ్చారు. "ఆఁ! రంగడు ఏడికిపోతాడు? అని పని కేవుజూస్త" మీరిక దిక్కులు చూడక పదండి.

పరుగెత్తాల్సిన కాళ్ళు విరిగి పోయాయి. జీవంలేని ఎండు గడ్డే అయ్యాయి. టపటప చినుకులు ప్రారంభ మయ్యాయి.

"శెహబాష్. దేవుడు మీకు మేలు జేసిండ్రా. న్యాయం - న్యాయమేమి ఏమంటావూ బావని రత్తన్నా?"

"అవునండీ" రత్తయ్యగారి సమాధానం.

"వానొస్తుంది గదా! ఇక మీ ఇండ్లేం కాలిపోవు. కానివారి అన్యాయం జరిగిపోతుంది. మీరే కాపాడాలి చెప్పండి. కరణడీ పట్వారి కడితితోపడ్డ ఎలుకలా గంతులు వేస్తున్నారు.




జోరుగా కురువడు ఆగదు. చెట్ల కొమ్మల్లో, ఆకుల్లో, ఆడుకుంటోంది వాన. పదేపదే రాళ్ళ మీద జారిజారి వాళ్ళు చిట్లించుకుంటోంది. కాలవల్లో కన్నీరే ప్రవహిస్తుంది. చినుకులు తీవ్రమయ్యాయి. కూలీల బిడ్డల్ని గొంగళ్ళలో చుట్టు జుట్టి, గడ్డికప్పి వోలారీ కిందికి తీసేశాడు షేర్‌దార్.

ఆడవాళ్ళు నిలువెల్లా ముద్ద వొణికిపోతూ కప్పరేస్తున్నారు. వడ్లునింపిపెట్టిన సంచులమీద తాటాకులు కప్పిరిదట్టంగా గడ్డి పేర్చి, పారల్తో కళ్ళం చుట్టూ కాలువలు తీస్తూ కొట్టుకుపోతున్న వడ్లను దాసళ్ళతో మరోచోట కప్పపోస్తున్నారు మగవాళ్ళు.

కల్లుకుండల్ని జాగ్రత్త చేస్తున్నాడు వడ్లూరి రాజిగాడు.

పట్వారి గొడుగు ఆసరాతో చెట్టులా మరో చెట్టుకు ఆనుకొని ఏదేదో అంటున్నాడు. దిన మంతా కాని పని, గంటలో అయిపోతుందనుకున్నాడు. పదిపన్నెండు సంచులదాన్యం తప్పిస్తే అంతా సురక్షితంగా చేతి

కొచ్చింది. అదే అతని ఆనందం సేటు గంజి లింగయ్య తనను మెచ్చుకుంటాడు. వడ్లు ఏరాత్రికైనా కరీంనగర్ చేరగలవు. లాభాల కిప్పుడు ఢోకాలేదు.

వాన తగ్గుముఖంపట్టింది కూలీల కాళ్ళు వూరివైపు సాగుతున్నాయి. కళ్ళంవేసిన సంకెళ్ళు కదలనివ్వడం లేదు. గుండెలు పిండేసినట్లు, నిలువెల్లా నీళ్ళు కారుతున్నాయి.

ఎవరి కంట్లో ఎన్ని అశ్రు తటాకాలు బద్దలవుతున్నాయో, ఎవరి హృదయంలో ఎన్ని అశ్రుతటాకాలు గట్లు తెంచుకుంటున్నాయో తెలియదు. చలికి భయానికి ఎంతమంది తల్లుల చనుబాలు విరిగిపోయాయో అంతకన్నా తెలియదు. పక్కి బస్సు, పట్టుకారోని బస్సు కరీంనగర్ చేరుకొని ఎప్పుడో పాతబడ్డవి.

ఆడవాళ్ళ గాజుల చప్పుడు ఎప్పుడో ఆగిపోయింది, పట్టెలు బురదలో కలిసాయి. మగవాళ్ళ దండకడియాలు, మొలతాళ్ళూ వొంటికంటుకుపోయాయి.

మార్పుకో చీరలేని ఎందరి మానినీమణుల అభిమానాలు ఎదురు తిరుగుతున్నాయో పట్వారికి తెలియదు. తడిసిపోయిన చుట్టల్ని తడుముకొని కరువ చుట్టల్లో ప్రాణాలు నిలుపుకునే ఎందరి కూలీల పెదాలు కదల్లేక నోరెత్తలేక వణికిపోతున్నాయో అంతకన్నా తెలియదు.

వాన పూర్తిగా వెలిసింది. ఆకాశం కసి తీర్చుకుంది. 'ఒరేయ్ చూడండ్రా, తాడిపత్రి ఎత్తితే వడ్లింకా నిమ్ముకక్కుతై. ఆ తడిసినవడ్లే తలోమానెడెక్కువిస్తా! తీసుకుపోయి ఆరబెట్టుకోండి. ఆఁ ఏముంది? ఒక్కెండకే గలలమంటై. ఏమోయ్ పనుల్లో మీకు అవ్వే. ఇయ్యాల కాదంటే ఇంటిదగ్గర గింజ దొరుకదు. ఇదో కాల్వరాజన్నా! నువ్వు ఇంకోమీ నల్గురితో దోస్తులుండి లారీలు నింపండి."

"రండ్రా" అంటూ కొమ్ము సాయిగాడు తడిసిన వొడ్లను నీళ్ళు ఎత్తిపోస్తున్నట్లు కొలుస్తున్నాడు.

కొంగుళ్ళలో, రుమాళ్ళలో నీళ్ళు కారిపోతుంటే, శాపగ్రస్తుల్లావచ్చి కూలి తీసుకుంటూన్నారు కూలీలు. బిచ్చాలు ఏత్తుకుంటున్నారు పనివాళ్ళు.

"మీ యిండ్లకేంగాకుండా వాన దేవుడు రక్షించాడు. అయినా మీ సొమ్ము నేనేవుంచుకోను. రేపొచ్చి కలవండ్రా" అని పట్వారి దూరం జరిగాడు.

లారీల కిందినుంచి తడిసిన గడ్లోంచి, గొంగళ్ళ మడతల్లోంచి పిల్లల్నెత్తుకొని ఒకరొకరే అంతా బయలుదేరారు కూలీలు.

పొద్దు బారెడువుంది.

వూరు సమీపిస్తున్న కొద్దీ భయం వాళ్ళ పాదాలకింది మట్టిని తొలిచేస్తుంది.

ఎన్ని పరుగులు పెట్టినా, తిట్టినా, ఏడ్చినా ఒకటే.

ఉరుములు, మెరుపులు దప్ప వూరిమీద ఒక్క వాన చినుకు లేదు. కనుకుంట్ల రంగుమామ కళ్ళనీళ్ళు కుక్కుకుంటూ "విన్నారా! వున్నోన్నీ, వాననూ నమ్ముద్దంటే విన్నారా. ఆడికళ్ళం, పంట బాగానేవుంది. మంట మనకయ్యింది. ఆడిదేవుడు అన్నే రచ్చించాడు. వున్నోళ్ళకే దేవుడ్రా! రండ్రా! రండి !! ఉన్నోళ్ళకే దేవుడ్రా!!! మన కన్నీళ్ళూ, చెమటా సున్నంలో, ఇటుకలతో కలిసి వేసినవాళ్ళ యిండ్లు కూలిపోను. గోడల క్రిందపడి కాళ్ళు నలిగిపోను.

"అప్పుడే మనం అందరం కలిసొస్తే ఎట్లొచ్చి ఎట్ల బొయ్యేదో ఇండ్లన్నా దక్కేవి. ఇంకేం మిగిలింది. గట్క గంజివాళ్ళు" అంటూ ఎదురొచ్చి ఏడుస్తూ పక్కనే వున్న చింతమొద్దు మీద కూలబడి పోయాడు కనుకుంట్ల రంగడు.